# బీఆర్ఎస్‌కు మద్దతుల వెల్లువ

- స్వచ్ఛందంగా సంఘీభావం తెలుపుతున్న కులసంఘాలు, వ్యాపారులు
- చల్లా వెంకట్రామిరెడ్డితో బీఆర్ఎస్‌కే ఓటేస్తామని ప్రకటన



ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిని సన్మానిస్తున్న వ్యాపారస్తులు

అయిజ, నవంబర్ 25 : అలంపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడికి రోజురోజుకూ మద్దతు పెరు గుతున్నది. అయిజ పట్టణంతోపాటు మండలం లోని పలు గ్రామాలకు చెందిన కుల సంఘాల నాయకులు, వ్యాపారులు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రా మిరెడ్డిని కలిసి మద్దతు తెలుపుతున్నారు. శనివారం పట్టణం లోని రెడ్డి కమ్యూనిటీ హాల్‌లో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రా మిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని ఎమ్మెల్సీ చల్లా కుల సంఘాల పెద్దలు, వ్యాపారులను కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే అన్ని రకాలుగా అండగా నిలుస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు, వ్యాపారులు పాల్గొన్నారు.

**టాప్‌గేర్‌లో కారు ప్రచారం**

అలం పూర్, నవంబర్ 25 : బీఆర్ఎస్ పాలనలోనే ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, మరిన్ని సంక్షేమ ఫలాలు అందాలంటే మరో సారి ముచ్చటగా మూడోసారి సీఎంను హ్యాట్రిక్ సాధిస్తాడని, దీనిలో ఏ మాత్రం అనుమానం లేదని బీఆర్ఎస్ నాయకురాలు, కౌన్సిలర్ సుష్మా అన్నారు. శని వారం మండలంలోని ఆయా గ్రామాల్లో స్థానిక నేతలు అభ్యర్థి విజయం కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



అలంపూర్‌లో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ సుష్మా



మానవపాడు : అమరవాయిలో ప్రచారం చేస్తున్న గులాబీ నేతలు



బింగిదొడ్డిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు

కర పత్రాలు పంపిణీ చేస్తూ, కారు గుర్తుకు ఓటెయ్యాలని ఓటర్లకు అవగాహన కల్పించారు. అలం పూర్ పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ వెంకటేశ్, వైస్‌చైర్మన్ శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు సుష్మా, ఇంతియాజ్, పుష్పలత, షకునాబీ, జయలక్ష్మి వార్డుల్లో ప్రచారం ముమ్మరం చేశారు.

**మానవపాడులో..**

మానవపాడు, నవంబర్ 25 : బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడికి ప్రతిఒక్కరూ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిం చాలని గ్రామాల్లోని బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. శనివా రం మం డల కేంద్రంతో పాటు ఆయాగ్రామాల్లో గులాబీ నేతలు చేసిన అభివృద్ధి పనులను కు తెలుపుతూ కారుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు.

**ఉండవెల్లిలో ..**

ఉండవెల్లి, నవంబర్ 25 : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సం క్షేమ పథకాలను కర పత్రాలపై ము ద్రించి ఇంటింటికి పంపిణీ చేస్తూ శనివారం ప్రచా రాన్ని నిర్వ హించారు. సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు రాజశేఖర్, సుంకన్న, పాల్గొన్నారు.

**అయిజలో..**

అయిజ రూరల్, నవంబర్ 25 : మండలం లోని గ్రామగ్రామాన శని వారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా మండలం లోని బింగిదొడ్డి, ఎక్లాస్‌పురం, కేశవరం తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



ఉండవెల్లిలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

**రాబోయేది రైతురాజ్యం**

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 25 : తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రైతురా జ్యం అని ఎంపీటీసీ పద్మ తెలిపారు. శని వారం మండలం లోని తిమ్మాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలను గడపగడపకూ వివరిస్తూ ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్నారు.

**విజయుడి విజయానికి కృషి**

వడ్డేపల్లి, నవంబర్ 25 : మండలం లోని కొంకల గ్రామంలో శని వారం సాయంత్రం వైస్ ఎంపీపీ చంద్రశేఖర్‌గౌడ్ బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. అభ్యర్థి విజయుడికి విజయాన్ని అందిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్యకర్తలు ,పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## బీచుపల్లి అంజన్నకు వెండి గద వితరణ



పూజారికి వెండి గదను అందజేస్తున్న భక్తురాలు

ఇటిక్యాల, నవంబర్ 25 : బీచుపల్లి క్షేత్రంలో వెలిసిన ఆంజనేయస్వామికి హైదరా బాద్‌కు చెందిన స్వామివారి భక్తురాలు గొల్లపూడి సావిత్రమ్మ మొక్కుబడిలో భాగంగా1500 గ్రాముల వెండి గదను వితరణ చేశారు. శనివారం క్షేత్రంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆమె గదను స్వామివారి చెంత ఆలయ ప్రధాన అర్చకుడు ప్రహ్లాదా చారి, జూనియర్ అసిస్టెంట్ బ్రహ్మయ్యలకు అందజేశారు. కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## ఆలయ నిర్మాణానికి భూమి పూజ

ఉండవెల్లి నవంబర్ 25 : కార్తీక పౌర్ణమిని పురస్కరిం చుకొని మండలంలోని అలంపూర్ చౌరస్తా అభయా ఆంజనేయస్వామి ఆలయ సముదాయంలో నూతనంగా నిర్మిస్తున్న కోదండ రామాల యానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భూమిపూ జ చేశారు. ఈ సందర్భంగా దాతలు చందాలు ఇవ్వడంతో ఆలయాన్ని నిర్మిస్తున్నామ న్నారు.

## ధన్వంతరి వేంకటేశ్వరస్వామికి పూజలు

అయిజ, నవంబర్ 25 : మండలంలోని ఉత్తనూర్ గ్రామంలో ధన్వంతరి వేంకటేశ్వర స్వామి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్తీక మాసం రెండో శని వారం కావడంతో ఉదయం స్వామికి సుప్రభాత సేవ, అభిషేకం, అలంకరణ నిర్వహించిన అర్చకులు భక్తులకు దర్శన భాగ్యం కల్పిం చారు. భక్తులు శ్రీవా రిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పట్టణానికి సమీపంలోని స్వయంభూ కట్టకింద తిమ్మప్పస్వామిని భక్తులు దర్శిం చుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి

## ఆర్డీఎస్ ఆనకట్టకు స్థిరంగా వరద

అయిజ, నవంబర్ 25 : కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టకు వరద స్థిరంగా కొనసాగుతోంది. శని వారం ఆర్డీఎస్ ఆనకట్టకు 5,468 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉండగా, ఆనకట్టపై నుంచి దిగువన ఉన్న సుంకేసుల బ్యారేజీకి 4,968 క్యూసెక్కులు చేరు తున్నాయి. ఆర్డీఎస్ ప్రధా న కాల్వకు 540 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ఆనకట్టలో 8.7 అడుగుల మేర నీటి మట్టం ఉన్నట్లు ఆర్డీఎస్ ఈఈ విజయ్‌కుమా ర్‌రెడ్డి తెలిపారు. తుమ్మిళ్ల పథకం పంప్ ద్వారా నీటి విడుదల కొనసా గుతుం దని పేర్కొన్నారు.

**టీబీ డ్యాంకు ఇన్‌ఫ్లో ..**

కర్ణాటక లోని తుంగభద్ర డ్యాంకు ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. ఇన్‌ఫ్లో 560 క్యూసెక్కులు ఉండగా, అవుట్‌ఫ్లో 10,761 క్యూసెక్కులు ఉంది. 105.788 టీఎం సీల పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం కలిగిన డ్యాంలో ప్రస్తుతం 16.855 టీఎం సీల నీటి నిల్వ ఉంది. 1633 అడుగుల గరిష్ట నీటి మట్టానికి గాను, ప్రస్తుతం 1596.07 అడుగుల నీటి మట్టం ఉన్నట్లు డ్యాం సెక్షన్ అధికారి రాఘువేంద్ర తెలిపారు.

## పాఠశాలలో మాక్ ఎలక్షన్స్

వడ్డేపల్లి, నవంబర్ 25 : శాంతినగర్‌లోని సరస్వతీ విద్యానికేతన్ హైస్కూల్‌లో శనివారం ఓటు హక్కుపై విద్యార్థులకు కరస్పాడెంట్ మమత విద్యార్థులకు ప్రత్య క్షంగా వివరిం చారు. స్కూల్ పీపుల్ లీకర్ ఎన్నికలపై మాక్ ఎలక్షన్ నిర్వహించి నామినేషన్, స్క్రూట్నీని, విత్‌డ్రా, ప్రచారం, పోలిం గ్‌బూత్ పట్ల అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రవి,ఉపాధ్యాయ సిబ్బంది గోవిందు, నవీన్, విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన అవసరం




సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి అనిరోజ్

- **న్యాయమూర్తి అనిరోజ్ క్రిస్టియన్**

గద్వాల అర్బన్,నవంబర్ 25 : ప్రతిఒక్క విద్యార్థి చట్టాలపట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయమూర్తి అని రోజ్ క్రిస్టియన్ పేర్కొన్నారు. జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని శని వారం ఉదయం జిల్లా న్యాయసేవా ధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం పీజీ కాలేజీలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహిం చారు. అనం తరం న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ భారత రాజ్యాంగాన్ని తెలుసుకో వాలని, చట్టాలు, వాటి ఉపయో గాలు, ప్రాథమిక హక్కులు, పౌరుల బాధ్యతలు, వివిధ చట్టాలను తెలుసుకో వాల న్నారు. 14ఏండ్ల లోపు పిల్లలు ఎక్కడైనా పనులు చేస్తూ కనిపిస్తే వారి సమా చారాన్ని జిల్లా న్యాయసేవా ధికార కార్యాల యంలో సమా చారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు గంట కవితాదేవి, బార్ అసో సియోషన్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ వెంక టరెడ్డి, న్యాయవాదులు సోమశేఖర్, ప్రభాకర్, లక్ష్మన్న, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నానో టెక్నాలజీపై అవగాహన ఉండాలి

గద్వాల టౌన్, నవంబర్ 25 : నానో టెక్నాలజీపై ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలని ఉస్మానియా యూని వర్సిటీ ప్రొఫెసర్ విఠల్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో శనివారం అడ్వాన్స్ ఇన్ కెమిస్ట్రీ అనే అంశంపై జిల్లా స్థాయి సెమినార్‌ను నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కెమిస్ట్రీలో రాణించడం వల్ల ఉద్యోగ అవకా శాలు ఎక్కువగా ఉంటా యన్నారు. వైద్య రంగంలోను, జౌళి పరిశ్రమ రంగం లోను నానో టెక్నాలజి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. నానో ఫ్యాబ్రిక్స్ కాంపోజిట్స్ పై ప్రొఫెసర్ జయతీర్థరావు వివరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు వర ప్రసాదు, ఆనంద్‌తీర్థ, జయరా ములతో పాటు కళా శాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ప్రొఫెసర్ విఠల్‌రావు